కొండపై మోస్తరుగా భక్తులు

తిరుమల,అక్టోబర్ 16

ప్రభాతవార్తప్రతినిధి: పెరటాసిమాసం నాల్గవ శనివారం ముగిసిన మరుసటిరోజు ఆదివారం తిరుమలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. భక్తులు సాయంత్రానికి వైకుంఠమ్ కంపార్టుమెంట్లకే పరిమితమయ్యారు. సర్వదర్శనానికి 12గంటలు సమయం పడుతుంది.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేడు రెండో విడత రైతుభరోసా నిధులు జమ

2.26 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.44.76 కోట్లు : కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

2022-23 సంవత్సరం రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ యోజన రైతులకు నగదు జమ జిల్లా స్థాయి కార్యక్రమం సోమవారం పుంగనూరు నియోజకవర్గం సోమల మండల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నుండి బటన్ నొక్కి ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి 2022-23 రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం కింద 2,23,092 మంది రైతు కుటుంబాలకు 44.762 కోట్ల రూపాయలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జమ చేయనున్నారన్నారు. జిల్లా స్థాయిలో సోమవారం సోమల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే 2వ విడత వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమానికి డిప్యుటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారన్నారు.

పోరాట నేతలకే 'దేశం'టిక్కెట్లు !

సొంత జిల్లాలో ఖరారుచేసేలా బాబు వ్యూహరచన!

ప్రభాతవార్త-తిరుపతి:

తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తన సొంత జిల్లా తిరుపతితోబాటు చిత్తూరుజిల్లాలో పార్టీ నేతల పనితీరుపై "ఫోకస్"పెట్టారు. ఏ నాయకుడు ఎలా వ్యవహరిస్తున్నారు, ప్రజా సమస్యలపై ఎంతవరకు పోరాటం చేస్తున్నారనే విషయంపై స్వయంగా ఆరా తీస్తున్నారు. పార్టీ కంటే పదవులే ముఖ్యమని భావిస్తున్న నేతలను పక్కన పెట్టేందుకు కూడా వెనుకాడరాదని యోచిస్తున్నారు. ఇప్పటికే బాబు 2024 ఎన్నికల్లో గెలుపు పై దృష్టి సారించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు, పోటీకి సై అంటున్న నేతలకు నిర్దేశం చేస్తున్నారు. ఇదివరకటికంటే ఇప్పుడు బాబు భిన్నంగా వ్యవహరిస్తూ ఎన్నికలకు ముందే ఆయా నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారుచేసి, ప్రజలకు చేరువయ్యేలా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలావరకు అసెంబ్లీ సీట్లను ఖరారుచేసుకుంటూ వస్తున్నారనేది పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. దీనివల్ల పార్టీలో అసమ్మతి ఉంటే ముందే తెలుసుకుని అభ్యర్థుల విజయానికి సానుకూల పరిస్థితులు కల్పించేందుకు వీలుంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా వరకు సొంత జిల్లాలో

పార్టీ నేతలతో రోజువారీగా మాట్లాడుతూ అభ్యర్థులను ఖరారుచేసే పనిలో నిమగ్నమయ్యారనేది చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన బలమైన పార్టీ అభ్యర్థులున్న నియోజకవర్గాల్లో వారే ఖరారయ్యే సూచనలు ఉండవచ్చని భావిస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అభ్యర్థులను ఖరారుచేసే విషయంలో తీవ్రంగా పనిచేసుకుంటూ పోతున్నారనేది పార్టీ వర్గాల సమాచారం. అధికార పార్టీ నేతల పనితీరు, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక సమస్యలపై గట్టిగా పోరాడే వారికే ప్రజల మద్దతు ఉంటుందని కూడా బాబు ఇప్పటికే స్పష్టం చేశారు. కేవలం ఫోటోలకు కార్యక్రమాలు నామమాత్రంగా చేపట్టడం, సోషల్‌మీడియాలో మెసేజ్‌లతో సరిపెట్టే నాయకులను పక్కన పెట్టే సూచనలు దాదాపు రెడీ అయ్యిందని ,నేతల తీరు మారకుంటే టిక్కెట్లు ఇవ్వబోమని బాబు తేల్చి చెప్పేస్తున్నారు. తిరుపతి ,చిత్తూరు జిల్లాలో పార్టీకోసం ,ప్రజల మద్దతు కూడగట్టే నాయకుడే అభ్యర్థిగా ఉంటారనేది బాబు నేతల ముందే ఖరాఖండిగా చెప్పేస్తుండటంతో ఇప్పటివరకు పలు పదవుల్లో ఉన్న వాళ్ళలో ఊడిపోయే దెవరో, కొనసాగేదెవరనేది కూడా నేతల్లో విస్మయం కలిగిస్తోంది. అధికారపార్టీ నేతలపై నేరుగా పోరాటం చేసే నాయకుడు లేదనేది టిడిపి కార్యకర్తల మనోవేదన. అధినేత స్వయంగా చెబుతున్నా, గట్టిగా హెచ్చరిస్తున్నా నేతల్లో మార్పు కనిపించడంలేదనే విమర్శలు లేకపోలేదు. పనిచేయని నేతల దోబూచులాటకు చెక్‌పెట్టేలా బాబు తనదైన శైలిలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారనేది పార్టీలో సీనియర్ల సమాచారం.

ఉద్యోగుల సమస్య పరిష్కారమే లక్ష్యం

బాధ్యతతో ఉద్యోగ సమస్యలపై పోరాటం
బయో మెట్రిక్ విధానంతో ఇబ్బందులు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆవిర్భవించిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వంలో అటెండర్ స్థాయి నుండి గ్రూప్-1 అధికారి వరకు సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విధులు నిర్వర్తిస్తోందన్నారు. చిత్తూరు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొదటి కౌన్సిల్ సమావేశం ఆదివారం చిత్తూరు విజయదుర్గ కళ్యాణమండపంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై బాధ్యతతో పోరాడుతున్న సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘమని పేర్కొన్నారు. కొన్ని సంఘాల నేతలు ఖరీదైన కార్లలో వెళ్ళి సన్మానాలు చేసి జేబులు నింపుకొంటున్నారని ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. 11వ పిఆర్‌సిలో ఉద్యోగుల జరిగిన అన్యాయం 12వ పిఆర్‌సిలో జరుగకుండా 2023 ఏప్రిల్ నుండి కార్యాచరణ రూపొందించి ఉద్యమ బాట పట్టానున్నామన్నారు. రాష్ట్ర ఎపి ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉద్యోగాలు చేసుకొనే ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు పెట్టి వారిని ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం ఉద్యోగులకు సకాలంలో జీతాలు సైతం చెల్లించని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వీడి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు చిత్తూరు గాంధీ విగ్రహం నుండి ఎంఎస్ఆర్ సర్కిల్, గిరింపేట మీదుగా విజయదుర్గా కళ్యాణ మండపం వరకు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావులు చిత్తూరు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివయ్య, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్‌రెడ్డి, సహ అధ్యక్షుడు బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా శివయ్య

జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొదటి కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షుడిగా శివయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా బాలాజీరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా భాగ్యమేరితో పాటు మిగిలిన కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, కడప జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

శ్రీహరికోట, సమీప ప్రాంతాల్లో
కురుస్తున్న వర్షాలు

- మొత్తం వాటర్‌ప్రూఫ్ కావడంతో రాకెట్ ప్రయోగానికి ఇబ్బంది లేనట్లే

మబ్బులు కమ్ముకున్న రాకెట్ ప్రయోగ కేంద్రం

శ్రీహరికోట (తడ), అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంతో పాటు సమీప ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని కారుమబ్బులు అలముకున్నాయి. ఈ నెల 22న అర్ధరాత్రి తర్వాత జరగనున్న జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగానికి ఈ వర్షం వల్ల ఏ మాత్రం ఇబ్బందులు ఉండవని షార్ వర్గాలు అంటున్నాయి. రాకెట్ ప్రయోగ వేదిక చుట్టూ మబ్బులు, ఈదురు గాలులు, వర్షం కురుస్తున్నప్పటికీ అక్కడ పటిష్టమైన వాటర్ ప్రూఫ్ సౌకర్యం కారణంగా రాకెట్ క్షేమంగానే ఉంటుందని చెప్తున్నారు. మరింత బలంగా తుఫాన్ గాలులు వీచినప్పుడు మాత్రమే ప్రయోగానికి ఇబ్బంది ఎదురవుతుందంటున్నారు. ఇదిలావుంటే ఆదివారం సెలవు రోజు కూడా షార్‌లో అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహించారు. జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగానికి సంబంధించి కొన్ని తనిఖీలు, రిహార్సల్స్‌ను పూర్తి చేసినట్లు తెలిసింది. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు ఎన్ఎస్ఐఎల్ తరపున షార్ మాజీ కంట్రోలర్ కుంభకర్ణన్ లాంటివారు షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు. వీరికితోడు ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు, పలువురు ఎన్ఎస్ఐఎల్ అధికారులు, యూకేకు చెందిన శాస్త్రవేత్తలు షార్‌లోనే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

వేడాంలో విషాదం

రోటోవేటర్‌లో తగులుకుని చిన్నారి మృతి

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి కూతవేటు దూరంలోని వేడాం గ్రామం పొలిమేరల్లో పంటపొలాల్లో రోటోవేటర్‌లో తగులుకొని ఏడాదిన్నర చిన్నారి ముక్కలు ముక్కలుగా మారాడు. తల, శరీరం వేర్వేరు అయ్యాయి. ఈ సంఘటన గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో విషాదం చోటు చేసుకుంది. గ్రామాలు కన్నీరు మున్నీరు అయ్యారు. నవ్వుతూ పొలాల్లోకి వరుసకు చిన్నాయనతో వెళ్ళిన చిన్నారి దేవాన్ష్ (18 నెలలు) క్షణాల్లో ముక్కలు అయి పంటపొలాల్లోని బురదలో కలసిపోవటం విషాదం కల్పించింది. టిఎంవి కండ్రిగకు చెందిన మునిచంద్ర తండ్రి బతుకుజీవనం గురించి వేడాంకు 30 సంవత్సరాల క్రితం చేరారు,అక్కడ మునిచంద్ర 6 సంవత్సరాల క్రితం మునిరాధాలతో వివాహం జరిగింది.వారికి ఓ అమ్మాయి,ఓ బాబు ఉన్నారు. బతుకు జీవనం కోసం వారు గ్రామానికి సమీపంలోని ఓ తోటలో కాపలాగా ఉంటున్నారు. చిన్నప్పటి నుంచి వేడాం పరిసరాల్లో ఉంటూ అందరికి తలలోని నాల్కల వలె వ్యవహరించే వారు.శనివారం సాయంత్రం మునిచంద్ర పొలాల్లో వరుసకు తమ్ముడు మహేష్ వ్యవసాయ పనుల్లో రోటోవేటర్ నడుపుతుండగా ఏడుస్తున్నాడని పక్కన కూర్చొబెట్టుకున్నాడు.ఆ చిన్నారిని మరచిపోయాడు, గేర్ మార్చుకొనే లోపల చిన్నారి బురదలో పడి ముక్కలుగా మారాడు.ఈ సంఘటనతో మహేష్ నిశ్చేష్టుడయ్యాడు. లబోదిబోమని రోదించాడు. గ్రామంలోకి పరుగులు తీసాడు. దాంతో గ్రామస్థులందరూ అక్కడకు చేరుకున్నారు. జరిగిన సంఘటనను చూసి కన్నీరు పెట్టారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సాధ్యమయ్యేనా.. షాక్ కొట్టేనా..?

చరవాణి తరహాలో విద్యుత్ వాడకానికి ముందస్తుగా రీఛార్జ్ !!
నూతన విధానం అమలుపై రేకెత్తుతున్న అనుమానాలు

కోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

చరావాణి తరహాలో విద్యుత్ వాడకానికి ముందస్తుగా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి త్వరలోనే రానుంది. ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థల కార్యాలయాలు, వాటి పథకాలు, పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు వెంటనే ప్రారంభించి 2023 డిసెంబర్ నాటికి స్మార్ట్ మీటర్లను (ప్రీపెయిడ్) ఏర్పాటు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలను కేంద్రం ఆదేశించింది. నిర్ణీత కాలవ్యవధిని

ఉత్తర్వుల్లో పేర్కొంది. దీని ప్రకారం దశలవారీగా రానున్న మూడేళ్లలో వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. మొదటి దశలో పట్టణ వినియోగదారులు 50 శాతం మంచినా 2019-20 ఆర్థిక సంవత్సరంలో పంపిణీ, వాణిజ్య నష్టాలు 15 శాతం మించి ఉన్న డివిజన్లను ఎంపిక చేసుకోవాలని సూచించింది. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రీపెయిడ్ విధానంతో ఆర్థికంగా మేలు చేకూరనుంది. ఈ విధానాన్ని ఆచరించే సంస్థలకు పంపిణీ రంగం పునరుద్ధరణకు వడ్డీలేని ఆర్థిక సహాయం అందించనుంది. స్మార్ట్ మీటర్ల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థల కార్యాలయాల విషయంలో సాధ్యాసాధ్యాలపై చర్చ సాగుతోంది. ముందస్తుగా రీఛార్జ్ చేసుకొని విద్యుత్‌ను వాడుకునే పరిస్థితుల్లో ఏ ప్రభుత్వ కార్యాలయమూ సిద్ధంగా లేదు. ఇప్పటికే వివిధ రకాల నిధులను ప్రభుత్వం మళ్లించుకొని స్థానిక సంస్థలను ఆర్థికంగా నిర్వీర్యం చేసిందన్న విమర్శలు ఉన్నాయి. కొందరు సర్పంచులు సొంత నిధులతో ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్నారు. ఆర్థికంగా లేనివారు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ తరుణంలో స్మార్ట్ మీటర్లు సాధ్యమేనా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గృహాల వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అందుబాటులోకి రానున్నాయి. ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల విషయంలో సమస్య తలెత్తనుంది. వీరికి నెలకు 200 యూనిట్ల వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. వీరి విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. గృహాల వినియోగదారులకు ప్రీపెయిడ్ మీటర్లు అమర్చే విషయంలో రీఛార్జ్‌పై తేలాల్సి ఉంది. ఇప్పటికే తిరుపతి జిల్లాలో రూ.700 కోట్లు విద్యుత్ బకాయిలు పేరుకుపోయి ఉన్నాయి. దీంతో అధికారులు కొత్త కనెక్షన్లు తీసుకుంటూ సంస్థకు బకాయిలు చెల్లించడం లేదని మరో సమస్య కూడా ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను తెరపైకి తీసుకొస్తోందని చర్చనీయాంశంగా మారింది.

కుప్పంలో కర్ణాటక పోలీసుల విచారణ.. 4లో

హత్యకేసులో బంగారం రికవరీ!!

ఉష్ణోగ్రతలు
16/10/2022

- తిరుపతి 30 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 32 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 33 డిగ్రీలు

బంగారం ధరలు
16/10/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,691

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,116

కోడిగ్రుడ్డు ధరలు
16/10/2022

కోడిగ్రుడ్డు :రూ.6.00
1 డజను: రూ.72.00

రాహుకేతుదోష మండపాల్లో
అధికారుల తనిఖీలు

23వేల మంది భక్తులు దర్శనం -ఫిర్యాదు వస్తే ఇంటికే . . .

శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారంతంతో రద్దీ పెరుగుతుంది. ముఖ్యంగా ఆదివారం ఉదయం అభిషేకాలకు, సాయంత్రం రాహుకాల సమయంలో ఆలయం కిక్కిరిసింది. సాధారణంగా సోమవారం ఉదయం రాహుకాల సమయంలో, మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది.ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిలువుదోపిడి అనే నినాదం ప్రముఖంగా మారింది. దాంతో ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సూపరింటెండెంట్ అయ్యన్న, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ నిత్య పరిశీలనలు, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి అధికారులు రాహుకేతుదోష నివారణ మండపాల్లో తిష్ట వేస్తున్నారు. ఫిర్యాదులు చేస్తే ఇక ఇంటికే అని స్పష్టం చేస్తున్నారు. రెండు నెలల రోజులకు పైగా ఆలయంలో రాహుకేతుదోష పూజలు జరుపుకునేభక్తులనుంచి 'దక్షణ వసూలు' సంప్రదాయానికి స్వస్తి చెప్పారు. ఇక్కడ ఉన్న రాజకీయ పరిస్థితితో బయటకు వెళ్ళిన వారు మళ్ళీ సిఫార్సులతో లోపలకు వస్తున్నారు. దాంతో దళారీ వ్యవస్థ రూపు మాపుటకు బదులు వేళ్ళు నాటుకుంటుంది. ఇఓ వికె సాగర్‌బాబు తిష్ట వేసి భక్తుల నుంచి వసూళ్ళు కాకుండా గమనిస్తున్నారు.

కోతలు పూర్తయ్యాయి..
అన్నదాతలకు 'కన్నీళ్ళు' మిగిలాయి

తొట్టంబేడు మండలంలో రోడ్లపై నుంచే వరిధాన్యంను లారీల్లో తరలిస్తున్న దృశ్యం

తొట్టంబేడు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ధాన్యాగారంగా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి,సత్యవేడు ఉన్నాయి. ఏడాదిలో కనీసం రెండు పంటలు పండించుకుంటూ పల్లెసీమల్ని పచ్చగా తీర్చి దిద్దుకున్నారు. అలాంటి రైతు పరిస్థితి నేడు దయనీయంగా మారింది.ప్రస్తుతం వరి కోతలు పూర్తయ్యాయి.. అన్నదాతలకు 'కన్నీళ్ళు' మిగిలాయ'ని చెప్పవచ్చును. ఓవైపు తెలుగుగంగ, మరో వైపు వర్షాధారపంటలతో తులతూగే నియోజకవర్గంలో రైతులు పండించిప పంటలకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. దీనికి తోడు ఈప్రాంతాల్లో ఆకాల వర్షాలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి.సాధారణంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి.కానీ ఈ ఏడాది అరకొర వర్షాలు కురవడంతో సుమారు వారం రోజుల పాటు ఎడతెరపి లేని వర్షాలతో పండించిన పంట నేలవాలి కొందరు కోత దశలో వర్షాలు కుంగదీస్తూ కొందరు, కోత తరువాత పంటను ఇళ్ళ దాచిపెట్టుకోలేక దళారులకు ధారబోసిన వైనం పలువురు రైతుల్ని కలచి వేస్తుంది. 'కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్నట్లు'మా పరిస్థితి మారిందని వాపోతున్నారు.ధాన్యాన్ని సేకరించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన సింగిల్‌విండో అధికారులు మాత్రం నామమాత్రంగా ఆర్‌బికెల నుంచి సేకరిస్తున్నారు. ప్రస్తుతం కోతలు పూర్తయ్యాయి. అయితే అన్నదాతలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో వారికి కన్నీళ్ళు మాత్రం మిగిలాయని చెప్పవచ్చును. ప్రభుత్వం క్వింటాళుకు రూ.2,200 లెక్కన 75కిలోల బస్తాకు రూ.1,600 ఇస్తే గిట్టుబాటు ధర ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు చెరువుల్లోను, మరోవైపు గంగకాలువలో నీరుసమృద్ధిగా ఉంది. దీనికి తోడు ఎకరాకు 25 నుంచి 30బస్తాలకు పైగా పండినా ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోంది.

అడుగడుగునా రైతు దోపిడి:-

సాదారణంగా పంటలు చేతికొచ్చే దశలో ప్రభుత్వం లెవి తీసుకుంటుంది. దాంతోమిల్లర్లు లెవి సేకరిస్తారు.దాంతో రైతుల వద్ద పంటల్నికొనుగోలు చేయటంలో మిల్లర్లు చొరవ చూపటం లేదు. ఇక దళారుల ఆగడాలు ఇంతా అంతా కాదు.అడుగడుగునా రైతుల్ని దోచుకుంటున్నారు. ఇలా గిట్టుబాటు ధరల్లేక ఓ వైపు దళారుల దోపిడితో మరో వైపు అన్నదాతలు తల్లడిల్లుతుంటే పట్టించుకునే దిక్కులేదు. సింగిల్ విండోల ద్వారా ధాన్యం కొనుగోలు సేకరణ చేయాల్సి ఉండగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించామని అధికారులు పేర్కొంటున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమైనా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం శోచనీయం. ఇటీవల తొట్టంబేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు బియ్యపుమధుసూధన్‌రెడ్డిని కోరిన విషయం విదితమే. ప్రస్తుత రబీసీజన్‌లో ఏపిసీడ్స్ నుంచి అన్నదాతలకు విత్తనాలు అందిస్తున్నారు.

బాల్య వివాహాల అడ్డుకట్ట ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

బాల్యవివాహాలు జరుగకుండా అడ్డుకట్ట వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్ అన్నారు. డిఆర్‌డిఎ సమావేశభవనంలో ఆదివారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావు, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎక్కడ జరుగకుండా నిలువుదల చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, సహకారం అందించినా, బాల్య వివాహాలకు హాజరైన వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. అలాగే బాల్య వివాహాలు జరిపించిన వారికి, బాల్య వివాహాలు చేసుకొన్న వారికి రెండు

సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తారన్నారు. భారతదేశంలో ఇప్పటికీ 23 శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాల రహిత దేశంను నిర్మించడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన అధికారి వుంటారని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే ఆ సమాచారంను వారికి అందించి వివాహాలు జరుగకుండా నిలువుదల చేయాలన్నారు. అలాగే ఆడ పిల్లలను చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టాలను విద్యార్థినిలకు వివరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల అడ్డుకట్టకు చర్యలు తీసుకొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంకు ముందు కలెక్టరేట్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతిగృహాల్లోని విద్యార్థినిలు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ తిప్పేస్వామి, తహసిల్దారు పద్మావతి, సిడిపిఓ నిర్మల, సహాయ సాంఘీక సంక్షేమశాఖ అధికారులు జోత్స్న, నాగేశ్వరరావు, కోర్టు సిబ్బంది ప్రతిమ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

చల్లాబాబుకు సాదరస్వాగతం

పుంగనూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చల్లాబాబుకు ఆదివారం పట్టణంలోని గూ దూరుపల్లి ఆలయసముదా యాల వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు, యాదవులు స్వాగ తం పలికారు. పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజర య్యేం దుకు వచ్చి ఆయనను యాదవకులస్తులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన శ్రీకృష్ణస్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమాలలో వారందరితో పాటూ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకు వీరాభిమానులున్న పుంగనూరు పట్టణ,మండల ప్రాంతాల్లో పార్టీను బలోపేతం చేసే దిశగా అందరూ కృషిచేయాలన్నారు. అనంతరం ఆయన పట్టణానికి చెందిన కరీముల్లా కుమారుని వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించి మైనార్టీ సోదరులతో సహపంక్తిభోజనంలో పాల్గొన్నారు కాగా చల్లాబాబు పట్టణంలోనికి రావడంతో పార్టీకు చెందిన పలువురు సీనియర్లు ఆయనను కలసి సత్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

కౌన్సిలర్ చొరవతో తీరిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య

కుప్పంరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ పరిధి 25వ వార్డు లక్ష్మీపురంలో దశాబ్దాల నుంచి నెలకొన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య కౌన్సిలర్ మణి చొరవతో తీరింది. గ్రామంలో పురాతన ఇనుప ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. అయితే ఇది ఆ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈనేపథ్యంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్థానిక కౌన్సిలర్ మణి రెస్కో ఛైర్మన్ జిఎస్ సెంథిల్‌కుమార్ సహకారంతో పాత ఇనుప ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బాల్యవివాహాలు అరికట్టడం అందరి బాధ్యత

- అదనపు జూనియర్ సివిల్ జడ్జి భారతి

కుప్పం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత అని కుప్పం అదనపు జూనియర్ సివిల్ జడ్జి భారతి పేర్కొన్నారు. ఆదివారంస్థానికబాలికలహాస్టల్‌లో విద్యార్థినులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జిమాట్లాడుతూబాలికలువిద్యపై ఆసక్తి చూపాలన్నారు. బాల్య వివాహాలకు తల్లిదం డ్రులు యత్నిస్తే పోలీసులు, ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించా లన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేసుకోవడం వల్ల బాలికలకు కలిగే నష్టాల గురించి వివరించారు.

మానవసేవే మాధవ సేవ

- కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

- రామకుప్పంలో శ్రీప్రియ నర్సింగ్‌హోంచే ఉచిత వైద్య శిబిరం!!

రామకుప్పం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మానవసేవే మాధవ సేవ అని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలుర హైస్కూల్‌లో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ శ్రీప్రియ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలకు వివిధ వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన వారికి ఆపరేషన్లను సైతం డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్యులు వివిధ ప్రాంతాలనుంచి హాజరైన సుమారు 300మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు మాత్రలు అందించారు. ఈ శిబిరం నిర్వహించిన మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌ను స్థానిక నేతలు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, సర్పంచ్ బివి మురళి, రాష్ట్ర నేత జయప్ప, సర్పంచులు రాజగోపాల్, విజయ్‌కుమార్, నాగిరెడ్డి, అప్పి, ఎంపిటిసి గుర్రప్ప, నారాయణస్వామి, వైద్యులు డా॥ దిలీప్, డా॥ మౌనిక, డా॥ విష్ణు వర్ధన్, డా॥ సుదర్శన్, డా॥ గుణవేలు, ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు తులసిరాం, దయాకర్, విజయ్, గజేంద్ర పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గణనాధుని సేవలో కాకినాడ ఎమ్మెల్సీ

కాణిపాకం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కాకినాడ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ రాణా ప్రతాప్, అర్చకులు ఆల య మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరంఆయన స్వామివారి సేవలో పాల్గొ న్నారు. ఆయనకు వేదమండపంలో వేదపండి తులు ఆశీర్వచనంచేసి స్వామివారి శేషవస్త్రాల ను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనే యస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనానిని అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు

- చిత్తూరులో జనసైనికులు ఆల్టిమేటం

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను ప్రభుత్వం అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వుంటుందని జిల్లా జనసేన పార్టీ నేతలు హెచ్చరించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జనసేన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ జనవాణి కార్యక్రమానికి హాజరు అవుతారని తెలిసి ప్రభుత్వం శనివారం రాత్రి నుండి సుమారు 200 మంది జనసైన నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసిందన్నారు. ఈ సందర్భంగా జనసేనాని వ్యక్తిగత భద్రతా సిబ్బందిని అరెస్టు చేయడం దారుణమన్నారు. జనవాణి కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు మృతి చెందిన జనసేన కార్యకర్తలకు బీమా చెక్కులు ఇవ్వడానికి వస్తే ఇబ్బందిపెట్టడం దారుణమన్నారు. ఈ సమావేశంలో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి దేవినేని యశ్వంత్,

నాయకులు భానుప్రకాష్, రూపేష్, సంతోష్, మురళీ, హరీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరమాత్మకు గుర్తుగా ఇంట్లో దీపాలు వెలిగించాలి

తవణంపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

దీపావళి సందర్భంగా శరీరవం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి వుంది అనేందుకు గుర్తుగా ఇంటి బయట దీపాలు వెలిగించాలని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం-2 కమిటీ అధ్యక్షులు ధనంజయ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం-2 సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం జొన్నగురకల, బాపినాయుడుపల్లె గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధములపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే ఇంటతి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి సంభందం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత భగవద్గీతను తప్పకుండా చదవాలని సూచించారు. కమిటీ అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సభ్యులు హేమంత్, దేవరాజులు, మురళి, ఉదయ్, కిట్టు, ధర్మేష్, భానుమతి, లత, చిట్టెమ్మ, లలిత, రెడ్డెమ్మ, మంజుల, రేఖ, కళ్యాణి, నాగమ్మ, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు,సూళ్లురు పేట, వెంకటగిరి నియోజకవర్గలు

చట్టాలపై అవగాహన అవసరం

కోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోట జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ అన్నారు. ఆదివారం స్థానిక గిరిజన బాలికల వసతిగృహంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయ మూర్తి భరత్ కమల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల సమాజంలోని పరిస్థితులను వివరించారు. బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలన్నారు. మహిళలు అనేక రంగాల్లో ముందుకు పోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనురాధ, రమణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై దాడి అమానుషం

కోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఎయిర్‌పోర్టులో మంత్రిపై జనసేన పార్టీ శ్రేణులు దాడి చేయడం అమానుషమని కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ మంత్రులు రోజా, జోగి రమేష్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖలో జరిగిన వైసీపీ గర్జన విజయవంతమైందన్నారు. ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు జనసేన శ్రేణులు కుట్రపన్ని దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే వారిని తమ ప్రభుత్వం వదిలిపెట్టేది లేదన్నారు. వికేంద్రీకరణ నిర్ణయంరాష్ట్రప్రభుత్వంతీసుకోవడం చారిత్రాత్మకమైనదని చెప్పారు. మూడు రాజధానుల ద్వారానే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని చెప్పారు. కర్నూలులో హైకోర్టులో ఏర్పాటు సీఎం జగన్ ముందుచూపు అన్నారు.

తడలో వర్షం.. పాముల కాలువలో చేరిన నీళ్లు

తడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

తడ ప్రాంతంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు పాముల కాలువలో నీళ్లు చేరాయి. దీనితో రైతులు మరింత ఉత్సాహంగా వరినాట్లు వేసుకుంటున్నారు. వ్యవసాయం పనుల్లో బిజీ అయ్యారు. ఆదివారం ఉదయం 18.2 మిమీల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ వర్షంతో కాళంగి నది, కరిపేటి కాలువలకు కూడా స్వల్పంగా నీళ్లు చేరాయి. నెర్రి కాలువలో నీటి ప్రవాహం సూళ్లూరు చెరువు వద్ద జరుగుతున్న పనుల కారణంగా తడ మండలం వైపు చేరడం లేదు. మిగిలిన ప్రాంతాల్లో రైతులు ఈ వర్షం వల్ల వరినార్లు కూడా ఏపుగా పెరుగుతాయని నమ్ముతున్నారు. గత వారంరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షంతో ఇప్పటికే పలు తీరప్రాంత గ్రామాల్లో పల్లె రోడ్లు

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బాల్యవివాహాల నిర్మూల నకు ప్రతి ఒక్కరు తోడ్పడా లని న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కోరారు. ఆదివారం సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాల మేరకు పట్టణంలోని వెనుకబడిన తరగతుల బాలి కల వసతిగృహంలో విద్యార్థి ను లకు బాల్యవివాహాలు, ని ర్మూలన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, రాజేశ్వరరావులు మాట్లాడుతూ చదువుకునే వయస్సులో చదువు తప్ప మరిఏఇతర ఆలోచనలు బాలికలకు ఉండరాదన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేదిశగా చదువుకోవాలన్నారు. బాల్యవివాహం చేసుకోవడం వల్ల సమాజానికి మరియు ఆరోగ్యానికి హానిచేస్తుందని వివరించారు. బాల్యవివాహాలు చేసుకున్న, ప్రోత్సహించిన వారికి చట్టంలో కఠినశిక్షలు ఉంటాయన్నారు. మహిళలకు, చిన్నపిల్లలకు ఉచిత న్యాయం అందిస్తుందని అలాగే ఏవైనా సందేహాలుంటే 15100 నంబర్‌కు పోన్‌చేయాలన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల కృషి

నాయుడుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు స్థానిక పోలీసులు చర్యలు చేపడుతున్నారు. పట్టణంలోని గాంధీమందిరం, పెద్దదర్గా తదితర ప్రాంతాలలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో నిరంతరం ట్రాఫిక్ ఆగిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచనలతో నాయుడుపేట ఎస్‌హెచ్‌వో ప్రభాకర్‌రావు ఆదేశాలతో స్థానిక పోలీసులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు చర్యలు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మలుపు ప్రమాదానికి పిలుపు

ఓజిలి, అక్టోబరు 16 ప్రభాతవార్త:

ఓజిలి నుంచి కురుగొండకు వెళ్లే మార్గంలో అయ్యప్పస్వామి గుడి సమీపంలో మలుపు దారి ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద ఎలాంటి సూచికలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో ఇక్కడ వాహనదారులు మలుపు వద్ద ప్రమాదాలు జరిగిన సందర్భాలు లేకపోలేదు. అధికారులు స్పందించి మలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని వాహన దారులు అధికారులను కోరుతున్నారు.

కోదండరామస్వామి ఆలయ చైర్మన్‌గా సాయి పృథ్వీరెడ్డి

చిల్లకూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని తమ్మిన పట్టణం గ్రామంలో వెలసియున్న శ్రీకోదండరామస్వామి ఆలయ చైర్మన్‌గా వరగలి గ్రామానికి చెందిన యరటపల్లి సాయి పృథ్వీరెడ్డి ఆదివారం ఆలయ ఇఒ దువ్వూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా కమిటి సభ్యులుగా బి.చంద్రశేఖర్‌రెడ్డి ,ఐ మనోహర్, ఎం రామానుజమ్మ, కె పద్మమ్మ ఏజి ప్రసన్నమ్మ,ఎం సుబ్బమ్మ, ఐ మహేష్‌లతోపాటు ఎక్స్ అఫిషియా మెంబర్ వి.ఆదినారాయణా చార్యులు ప్రమాణస్వీకారం చేశారు.

ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం

వాకాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గుంతా గేలి పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభం తీగలు కిందకు జారి నేల వైపు చూస్తూ ప్రమాదానికి హెచ్చరిస్తుందన్నారు. స్థానికుల వివరాల ప్రకారం వాకాడు మండలం నిడిగుర్తి పంచాయితీ పరిధిలోని వల్ల మేడు గ్రామంలోని గుంతా గేలి భూమి పొలాల్లో నిత్యం మనుషులు, పశువులు తిరిగే పొలాల్లో విద్యుత్ స్తంభం తీగల కిందకు జారి నేల వైపుకు వాలిపోయి పడిపోవడానికి ప్రమాదపు అంచుల్లో ఉంది. రుతుపవనాల వలన ఈ సీజన్‌లో ఎక్కువగా కురిసే వర్గాలుకు విద్యుత్ స్తంభం పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు బాధ వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం ఆ ఏరియాలో వ్యవసాయ ఆధారపు కూలీలు పశువులు వంటివి సంచారిస్తూ ఉంటాయి. పరిస్థితులు ప్రభావం విషమించినప్పుడు ప్రమాదం జరిగే అవకాశం వాటిల్తుంది. గత నెలలో నిడిగుర్తి పంచాయితీ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న గ్రామస్తులు పలుమార్లు తెలియజేసారు. ఆ సిబ్బంది నుండి ఎటువంటి స్పందన ఇప్పటివరకు లేదు ప్రాంతానికి వెళ్లాలంటే మనుషులు గాని పశువులు మేపే వారు గానీ అరచేతిలో ప్రాణం పట్టుకున్నట్లు ఉంటుంది. ఎప్పుడు ఏం జరుగుతుందో భయం ఆందోళన కలుగుతుందని జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిష్కారం చూపగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

రూ.3వేల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

చిత్తూరు టుటౌన్ పరిధిలోని సంతపేటలో నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నారనే సమాచారం అందడంతోటుటౌన్ ఎస్ఐ లోకేష్ సిబ్బందితో ఆదివారం షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సంతపేటలోని పార్థసారధి, శక్తివేల్‌కు సంబంధించిన షాపుల నుండి 3 వేల రూపాయల విలువైన గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ పేర్కొన్నారు.

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని సన్మానించిన చిట్టిబాబు

చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

2024 పార్లమెంటు ఎన్నికల వరకు రాష్ట్ర బిజెపిఅధ్యక్షుడిగాసోము వీర్రాజును కొనసాగి స్తూ బిజెపి అధిష్టానం తీసుకొన్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ విజయవాడలో శనివారం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు ఆయ నను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిచిట్టి బాబురాష్ట్ర పార్టీఅధ్యక్షులుసోము వీర్రాజుకుకాణిపాకంశ్రీవరసిద్ధి వినాయక స్వామి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఇన్‌ఛార్జీ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మణివర్మ, రాజసింహ,మహిళామోర్చాజాతీయఎగ్జిక్యూటివ్‌నిషిధరాజు,జిల్లామీడియా ఇన్‌ఛార్జీ రామభద్ర, పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కిషోర్‌చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి జిల్లా టీడీపీ సర్వసభ్య సమావేశం

తవణంపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం తిరుపతి తనపల్లె క్రాస్‌లోని రామా నాయుడు కళ్యాణ మండపంలో సోమవారం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్ నాయుడు,జొన్నగురకల మధుకుమార్‌యాదవ్‌లు తెలిపారు. ఉదయం10 గంటలకుజరిగేఈ సమా వేశానికి మండలంలోనిజాతీయరాష్ట్ర,జిల్లాకమిటిసభ్యులుక్లస్టర్,మండల ప్రధాన, అనుబంధ కమిటీ నాయకులు, మాజీఎంపీపీలు, జడ్పీటీసీలు, యూనిట్ ఇన్‌చార్జిలు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయండి..!

ప్రతాప్ స్వామీజీ

రామచంద్రాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

హిందువుల అత్యంత పవిత్రమైన కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ కోరారు. ఆదివారం రాయలచెరువు కట్టపై ఆయన శిష్య బృందంతో కలసి కార్తీక దీపోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న యోగుల ర్వతంపై కార్తీక పౌర్ణమి దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దీపానికి ప్రత్యేకంగా తయారు చేయించిన 6 అడుగుల కొప్పెరతో 108 కేజీలు ఆవు నెయ్యిని ఉపయోగించి వెయ్యిమీటర్ల వత్తితో దీపాన్ని వెలిగించడం జరుగుతుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తిరుపతి డివిజన్

గ్రామ స్వరాజ్యం తీసుకురావడమే జగన్ లక్ష్యం

శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి

నింద్ర, అక్టోబరు 16 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకొని రావడమే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి తెలిపారు. అదివారం మండలంలోని కొప్పేడు గ్రామ సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రం, వైయస్ఆర్ క్లినిక్, పాలశీతలీకరణకు భవనానికి శ్రీశైలం ట్రస్టు బోర్డు చేర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి భూమి చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్

జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. ఎక్కడ అవినీతి తావులేకుండా పేద ప్రజలకు చేరవలసిన పథకాలు నేరుగా డిబిటి పద్దతిలో అందజేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. స్థలదాతలువంజాక్షరంరెడ్డి, వసంతమ్మ, మురళీ, ఈకార్యక్రమంలో వడమాలపేట జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర ఈడిగ కార్పరేషన్ చేర్మన్ కెజి శాంతికుమార్, నింద్ర జడ్పీటిసి సభ్యులు మల్లీశ్వరిపరందామయాదవ్, వైకాపా సినియర్ నాయకులు లక్ష్మిపతి రాజు, అములు, వైస్‌యంపిపి దుర్గాదేవి, యంపిటిసిలు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, విజయ, రమ్య, మంజుల, మాజీ సింగల్‌విండో చేర్మన్ దొరవేలురెడ్డి, సర్పంచ్‌లు మనోహర్‌నాయుడు, జయచంద్రారెడ్డి, జయమ్మ, ఆదిలక్ష్మి, గోపి, సూర్య, నాయకులు దేవన్, చంద్రబాబురెడ్డి, పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన మోహిత్‌రెడ్డి పాదయాత్ర!

తిరుచానూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించిన మహా పాదయాత్ర ఆదివారం 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తిరుచానూరులో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో భాగంగా ఆయ న మాట్లాడుతూ మహా పాదయాత్ర ద్వారా ప్రజ ల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, 2024లో 175కు 175 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, సెక్రటరీ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి యశోద, ఎంపిటిసిలు నరేష్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు మునేంద్రరాయల్, ఆర్ఆర్ యూత్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల నీడలో ఎంత కాలం పరిపాలిస్తారు?

శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో పోలీసుల నీడతో వైకాపా ప్రభుత్వం ఎంత కాలం పరిపాలిస్తారని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్ ప్రశ్నించారు. విశాఖలో జరుగుతున్న సంఘటనలపై ఆయన స్పందించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతిని బిజెపి-జనసేన పార్టీలు సమర్థించవు, ప్రోత్సహించదని కోలా ఆనంద్ అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ విశాఖ పట్టణం పర్యటనలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల అక్రమ ఆరెస్టులను ఆనంద్ ఖండించారు. విశాఖలో బిజెపి మిత్రపక్షమైన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వారి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలి వచ్చే మార్గంలో వైకాపా మంత్రులను పోలీసులు ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సభల్లో విద్వేష పూరిత ప్రసంగాలు తరువాత కృత్రిమ ఉద్యమాలు, ఇవేది పని చేయకపోవటంతో మంత్రులపై దాడి డ్రామా ఇవన్ని కూడా వైకాపా నాయకులు ప్రణాళికా బద్దంగా చేస్తున్నారని ఆనంద్ ధ్వజమెత్తారు. మంత్రులపై దాడి చేసారని వైకాపా నాయకులు మాత్రమే ఆరోపిస్తున్నారని పోలీసులు నిర్ధారించలేదని జనసేన నాయకులను కార్యకర్తలను బేషరతుగా విడిచిపెట్టాలని కోరారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు అని పవన్ కళ్యాణ్ వెంట బబిజెపి ఉంటుందని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల వ్యవస్థను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఆకృత్యాలను, రాష్ట్ర బిజెపి నాయకత్వంలో కలసి పూర్తి సాక్షాలతో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు పిర్యాదు చేస్తామని ఆనంద్ అన్నారు.

హిందూధర్మ ప్రచారానికి విశేష కృషి

తొట్టంబేడు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఈనెల దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి కమిటీ సారధ్యంలో మండలంలోని చిట్టత్తూరు, ఎర్రమిట్ట, బోనుపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, జ్ఞాన గ్రంధాల హిందూ ధర్మ ప్రచారం జరిగింది. ఈసందర్భంగా కమిటీ సభ్యులు దీపావళి పండుగను గురించి వివరించారు. గురువు తన జ్ఞానాగ్నితో శిష్యులకు జ్ఞానజ్యోతిని వెలిగించి యోగమార్గంలో నడిపిస్తారని అనుటకు గుర్తుగా ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరంతో పోలిస్తే ఇంటిలోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి సంబందం అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబందించినదిగా ఉందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక శ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షులు, సభ్యులు సుబ్రమణ్యం, వెంకటలక్ష్మి, సుధ, అమరావతి, జయసుధ, సురేష్‌యాదవ్, రాజేష్, లీలా, సాయియాదవ్, పూర్ణసాయి, యాదవ్, ఉదయ్‌కిరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులందరు తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులే

-బొజ్జలబృందమ్మ

శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

దళితులందరు తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులే అని దివంగత మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణిబొజ్జలబృందమ్మఅన్నారు. ఆదివారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ దళిత ఆత్మీయ సమావేశంను పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కల రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బొజ్జలబృందమ్మ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం నియోజకవర్గంలో 65శాతం ఓటు బ్యాంకు ఉన్న మనం బయపడి బలహీనంగా ఉన్నా రోఉజులను విడనాడి బలమైన శక్తిగా ఎదగాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీలను అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేదిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో తన తనయుడు సుధీర్‌రెడ్డిని గెలిపిస్తే తిరుపతి జిల్లా నుంచి మంత్రిగా చూడవచ్చన్నారు. కార్యక్రమంలో దళితనాయకులు రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపినాథ్, సంపత్, సన్నీ, భాస్కర్, మణి, సుబ్రమణ్యం, రాజా, రామకృష్ణ, లక్ష్మణ్, ఊహ, జయశ్రీ మరియు దళిత కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బృందమ్మను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ దళితనాయకులు పాల్గొన్నారు.

సాధికార కమిటీలు టిడిపికి అండగా నిలబడాలి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

సాధికార కమిటీలు తెలుగుదేశంపార్టీకి అండగా నిలబడాలని దివంగత మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ కోరారు. గాండ్ల, తెలికుల సాధికార కమిటీ సభ్యులుగా ఇటీవల నియమించబడిన కన్నావరం హరిబాబు ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బొజ్జలబృందమ్మను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి లక్ష్మిదేవి విగ్రహాన్ని అందించారు. అనంతరం బృందమ్మ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ 56 బిసి కులాలకు సంబందించిన సాధికార కమిటీలు నియమించిందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరితారకరామారావు వెనుకబడిన కులాలకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అదేబాటలోటిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా పయనిస్తున్నారని తెలిపారు. బిసి కులాలు ఏకమైతే రాష్ట్రంలో తెలుగుదేశం విజయం ఖాయం అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, తొట్టంబేడు పార్టీ మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, పార్లమెంటు రైతు విభాగం నాయకుడు ప్రకాష్‌నాయుడు, దొరబాబు, భాస్కర్‌గౌడ్, గోగినేని సురేష్‌నాయుడు, తిరుపతి పార్లమెంటు ఎస్టీసెల్ అధ్యక్షులు సుబ్బయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శి సుబ్రమణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు బ్రహ్మరథం

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు పూలతో బ్రహ్మరథం పట్టారని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఆదివారం 11వ డివిజన్ తాతానగర్, వినాయకనగర్, తాతయ్యగుంట కట్ట మొదలుగా ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తాతయ్య గుంటలో కొత్త సిసి రోడ్డు కొరకు తవ్విపెట్టిన రోడ్డును పరిశీలించి రోడ్డు పనులు వెంటనే మొదలు పెడుతున్నామని అన్నారు. అలాగే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. దొడ్డ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో ఎమ్మెల్యే మేయర్, కమిషనర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరిష, కమిషనర్ అనుపమ అంజలి, ఉపమేయర్లు భూమన అభినయ్, ముద్ర నారాయణ, డివిజన్ కార్పొరేటర్లు దొడ్డరెడ్డి ప్రణాళిక రెడ్డి, రామస్వామి వెంకటేశ్వర్లు, దూది కుమారి, దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డరెడ్డి శంకర్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

విద్య మీ జీవితాలలో వెలుగులు నింపగలదు..!

సిఐ ఓబులేష్

చంద్రగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

విద్య (చదువు) మీ జీవితాలలో వెలుగులు నింపగలదని సిఐ ఓబులేష్ అన్నారు. నరశింగాపురం ఎస్టీ కాలనీలో శనివారం రాత్రి ప్రజలకు తమ భవిష్యతుపిల్లలభవిష్యత్తుపట్ల సిఐ అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఎస్టీలకు అనేక అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అయితే అవగాహనా లేమితో పిల్లలను విద్యకు దూరం చేసి నరశింగాపురం, ఏ.రంగంపేట వద్ద చిరుతిండ్లు విక్రయింపజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలిసీ తెలియని చిరుప్రాయంలోనే బాలికలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం, అత్యంత ప్రమాదకరమన్నారు. తల్లిదండ్రులు మత్తుకు బానిసలై పిల్లల పోషణకు ఇబ్బందులు ఎదుర్కొటుండటం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాలనీ ప్రజలు తమకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలనీ, వీధి లైట్లు వెలిగించేందుకు సహకరించాలి కోరారు. శ్మశాన వాటిక విషయం తహశీల్దార్ శిరీషా దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వీధి లైట్ల సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామనా న్నారు. ఎస్ఐ హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమార్పును తీసుకువచ్చేది సాధనే

పుత్తూరురూరల్, అక్టోబరు 16 ప్రభాతవార్త:

పుత్తూరు త్రినేత్ర పిరమిడ్ ధ్యాన మందిరంలో జరుగుతున్న మండల ధ్యాన తరగతుల్లో సందర్భంగా ముఖ్య అతిథిగా బ్రహ్మర్షి శ్రీ ప్రేమనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరమైన నిరంతరాయమైన సాధన ద్వారా ఎవరినివారే ఉద్ధరించుకోవాలి, జీవితంలో పెనుమార్పును తీసుకువచ్చేది సాధనే, మనకు ఎంతటి ఉన్నత సంకల్పాలు ఉన్నా ఉత్తమ ఉద్దేశాలు ఉన్నా అవి సాధన లేకుండా కార్యరూపం దాల్చవు. కేవలం ధ్యాన సాధన ద్వారానే అన్ని సంకల్పాలు నెరవేరుతాయని వివరించారు. అనంతరం విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు డా. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ చిత్రపటం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు ధనమ్మ, మధన, జయచంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యం, నాగరాజు, పురుషోత్తంశెట్టి, గిరివర్మ, సుజాతలు పాల్గొన్నారు.

డా॥వై.ప్రవీణ్‌కు ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తిరుపతికి చెందిన డా॥యలమంచిలి ప్రవీణ్‌కు ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు వరించింది. ప్రతి సంవత్సరం సిటిజన్స్ ఇంటిగ్రేషన్ పీస్ ఇన్స్‌స్టిట్యూట్(న్యూ ఢిల్లీ) వారు నిర్వహించే వర్క్ షాప్ మరియు సెమినార్‌ను ఈ ఏడాది మాజీ రాష్ట్రపతి డా॥అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పలు రంగాలలో సేవలందిస్తూ, దాదాపు 2వేల సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను డా॥ప్రవీణ్‌కు ఈ అవార్డును ప్రదానం చేస్తూ దీనికి సంబంధించిన కన్ఫర్మేషన్ లెటర్‌ను శనివారం ఆ సంస్థ కార్యదర్శి పంపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈ అవార్డులు తన బాధ్యతను మరింత పెంచాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

పవన్‌ను టచ్ చేసే దమ్ము వైసిపికి లేదు!

జనసేన జిల్లా నేతలు

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తమ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను టచ్ చేసే దమ్ము వైసిపిలో ఏ ఒక్కరికీ లేదని జనసేన జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్‌లు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో జనవాణి సభ పెట్టాలని మూడు నెలలకు ముందే నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే దానిని అడ్డుకోవాలనే దుష్ట ఆలోచనతో వైసిపి ప్రభుత్వం విశాఖ గర్జన పేరుతో సభ పెట్టి అబాసుపాలైందని ఎద్దేవా చేశారు. తమ శాఖలపై ఏమాత్రం అవగాహన లేని పనికిమాలిన మంత్రులు తమ అధినేతపై ఇష్టమొచ్చినట్లు అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పవన్ ఎయిర్‌పోర్టుకు వచ్చే సమయానికే అక్కడికి వైసిపి మంత్రులు వచ్చి ఉన్నారని, వారు ఏర్పాటు చేసిన రౌడీలే గంజాయి, మద్యం సేవించి మంత్రులపై దాడులు చేశారని అన్నారు. మంత్రి రోజాకు విశాఖలో ఏం జరిగిందో తెలుసు కాబట్టి ఇంకోసారి పవన్‌పై ఆరోపణలు చేసేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, నాయకులు ముస్వామి, సుమన్‌రాయల్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 22న ములాయంసింగ్ విగ్రహ ప్రతిష్టాపన!

-దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తాం

-అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కన్వీనర్ సోంప్రకాష్ యాదవ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

నవంబర్ 22వ తేదీ తిరుపతిలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ములాయంసింగ్ యాదవ్ వగ్రహాన్ని ప్రతిష్టించనున్నామని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కన్వీనర్ సోంప్రకాష్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక అఖిల భారత యాదవ మహాసభ దక్షిణాది రాష్ట్రాల కేంద్ర కార్యాలయం నందు తిరుపతి, ప్రకాశం, ఎన్టీఆర్, శ్రీకాకుళం జిల్లాల కార్యవర్గ సమావేశం 15, 16 తేదీలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సోంప్రకాష్ యాదవ్, జాతీయ కో-ఆర్డినేటర్ మరియు మహాసభ శతాబ్ధి ఉత్సవాల సలహా మండలి సభ్యుడు వై.షణ్ముగం యాదవ్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్వర్గాయ ములాయంసింగ్ యాదవ్‌కు ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సోంప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి జిల్లాలో శతాబ్ధి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కార్యాచరణ జరిగిందన్నారు. ఇందులో భాగంగా తిరుపతి, ప్రకాశం, ఎన్టీఆర్, శ్రీకాకుళం జిల్లాల శతాబ్ధి ఉత్సవాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ ములాయంసింగ్ యాదవ్ జన్మదినం సందర్భంగా నవంబర్ 22న తిరుపతి సమీపంలోని కుంట్రపాకం వద్ద గల శ్రీకృష్ణ గీతమందిరం నందు ములాయం విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా॥మునస్వామి, రాష్ట్ర శతాబ్ధి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బొట్ల రామారావు యాదవ్, మహేశ్వరి యాదవ్, విశ్వ ప్రకాష్ యాదవ్, కార్యదర్శులు ఆంజనేయమూర్తి యాదవ్, హహిళా విభాగం అధ్యక్షురాలు నాగమల్లీశ్వరి యాదవ్, నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థుల అభినందన సభను జయప్రదం చేయండి

అప్పుస్మా రాష్ట్ర నాయకులు పి. చంద్రశేఖర్ రెడ్డి

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఉత్తమ విద్యార్థుల అభినందన సభను జయప్రదం చేయండని అప్పుస్మా రాష్ట్ర నాయకులు పి. చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తిరుచానూరు రోడ్డులోని స్ప్రింగ్స్ హోటల్లో అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అప్పుస్మా రాష్ట్ర నాయకులు పి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డా. ఏపిజే అబ్దుల్ కలాం 91వ జయంతి పురస్కరించుకుని తిరుపతి నగరంలో సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను జయప్రదానికి ప్రైవేట్ విద్యా సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఈ యుగానికి యుగ పురుషడని ఆయన జీవితం ఎందరికో ఆదర్శవంతమని అన్నారు. సంకల్ప సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. రాజా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి, యువకులకు అబ్దుల్ కలాం ఆదర్శాలను తెలియజేసేందుకు సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ నెల 17వ వక్తృత్వ పోటీలు విశ్వం స్కూల్ జీవకోనలో చిత్రలేఖన పోటీలు ఈ నెల 19న ఎస్‌వియూ క్యాంపస్ స్కూల్ నందు, వ్యాసరచన పోటీలు ఈ నెల 21న శ్రీ పద్మావతి ఉన్నత పాఠశాల నందు నిర్వహించి ఈ పోటీలలో ప్రథమ, ద్వితియ, తృతియ ర్యాంకులకు ఈ నెల 28న మహతి ఆడిటోరియంలో జరిగే ఉత్తమ విద్యార్థి అభినందన సభలో ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, కేఎస్ వాసు, భాస్కర్ రాజు, నాయకులు రాజు, రమేష్ బాబు, షేక్ మహమ్మద్ రఫీ, పెద్దరాయుడు, ఇతరులు పాల్గొన్నారు.

గోపాల్‌రెడ్డి, మణికుమార్‌లు సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తులు!

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి తమ తుది శ్వాస వరకు ప్రజా పక్షాన నిలబడిన గొప్ప పాత్రికేయులు మబ్బు గోపాల్ రెడ్డి, మణికుమార్‌లని సీనియర్ పాత్రికేయులు దేవరాజన్, ఆర్ఎం. ఉమామహేశ్వరరావులు అభిప్రాయపడ్డారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులైన గోపాల్‌రెడ్డి, మణికుమార్‌లు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు సంస్మరణ సభ నిర్వహించి వారి చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో .సీనియర్ జర్నలిస్టులు రామ చంద్రారెడ్డి, శ్రీధర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జె. భాస్కర్‌రెడ్డి, బాలచంద్ర, కోశాధికారి శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు నగేష్, గిరిధర్, నరేందర్‌రెడ్డి, టివి9 రాజు, 10టివి మురళి, మోహన్‌రావు, ప్రెస్‌క్లబ్ కార్యవర్గసభ్యులుపాల్గొన్నారు. పాల్గొన్నారు.

పేరూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో 'ఆయుధ పూజ'

తిరుపతిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ పేరూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆదివారం ఆయుధ పూజ ను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ ప్రకారం విజయదశమి నుండి దీపావళి పండగల నడుమ ఆయుధపూజ నిర్వహించడం ఆనవాయితీ. పేరూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏలాంటి అవాంతరాలు తలెత్తకుండా, ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా, వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా, మెరుగైన విద్యుత్ సరఫరా జరగాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకమునుపు సబ్ స్టేషన్‌లో శాస్త్రోక్తంగా యాగం నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినియోగించే పని ముట్లకు పూజలు నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఏలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకూడదని ప్రార్థించారు. అనంతరం సిబ్బందికి బట్టలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పేరూరు సబ్‌స్టేషన్ ఏ.ఇ. రజనీకాంత్, డి.ఇ. శేషాద్రిరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి, వెంకటపతినగర్ సర్పంచ్ చిన్నియాదవ్, చెర్లోపల్లి వైకాపా నేత శుభగిరి, చెంచుమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తయారీ, అమ్మకం ఆపేసిన వారికి ఉపాధి అవకాశాలు

నారాయణవనం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సారా నిర్మూలనకై చేపట్టిన ఆపరేషన్ పరివర్తన్ 2.0లో భాగంగా ఆదివారం ఉదయం ఎస్ఇబి కార్యాలయంలో ఎస్ఇబి సిఐ కృష్ణ అధ్యక్షతన యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, ఎస్ఇబి ఎస్పీ స్వాతి ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సారా తయారీ, అమ్మకాన్ని నిలిపివేయడంతో నారాయణవనం మండలంలోని తిరువట్యం, వికెపాలెం, పుత్తూరు మండలం అడవికండ్రిగ గ్రామాల్లోని యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా పలు ప్రైవేటు కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చదువుకున్న యువకులు తమ సర్టిఫికేట్లను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, సర్పంచ

కుప్పంలో కర్ణాటక పోలీసుల విచారణ..

హత్యకేసులో బంగారం రికవరీ!!

జ్యూవెలర్స్‌నుంచి నిందితుడ్ని బయటకు తెస్తున్న కర్ణాటక పోలీసులు

కుప్పం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలో ఆదివారం కర్ణాటక పోలీసులు ఓహత్య కేసుకు సంబంధించిన బంగారు అభరణాల వ్యవహారంపై విచారణ చేశారు. తరచూ పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడులలో వివిధ కేసులకు సంబంధించి చోరీ సొత్తుకు అక్కడి పోలీసులు తరచూ కుప్పం రావడం పరిపాటిగా మారిపోయింది. తాజాగా కర్ణాటక రాష్ట్రంలో ఓ మహిళను హత్య చేసిన కేసులో నిందితుడు ఆమె మెడలోని చైను, ఇతర ఆభరణాలు తెచ్చి కుప్పంలో విక్రయించిన సంఘటన వెలుగుచూడడంతో ఆదివారం కర్ణాటక పోలీసులు కుప్పం వచ్చారు. నిందితుడితో సహా కుప్పంకు వచ్చిన కర్ణాటక పోలీసులు స్థానికంగా ఉన్న ఓ జ్యూవెలర్స్ దుకాణంలో అతను హత్య కు గురైన మహిళ మెడచైను, ఇతర ఆభరణాలు విక్రయించినట్లు గుర్తించి సుమారు 44 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసినట్లు కర్ణాటక పోలీసులు తెలిపారు. కుప్పానికి చెందిన రమేష్ అనే వ్యక్తి సాయంతో నిందితుడు బంగారాన్ని జ్యూవెలర్స్ షాపులో విక్రయించినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో వివిధ నేరాలకు పాల్పడే వారు బంగారు ఆభరణాలను కుప్పంలో విక్రయించడం పరిపాటిగా మారిపోతోంది. ఏ క్షణాన పొరుగు రాష్ట్రాల పోలీసులు కుప్పం వచ్చి ఎవర్ని పట్టుకెళ్తారో తెలియని పరిస్థితి తరచూ ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పొరుగు రాష్ట్రాల్లో చోరీకి గురైన బంగారం ను కుప్పంలో బంగారు నగల దుకాణాల యజమానులు కొనుగోలు చేయకుండా వారికి తగు కౌన్సిలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొండ బస్సులకు శంఖుచక్రనామాలు కనుమరుగు!!

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న దర్శనానికి గతంలో తిరుమలకు వచ్చే సామాన్య భక్తులు సులభంగా కొండకు నడిచే ఆర్టీసి బస్సులను గుర్తించేలా ,బస్సు ముందుభాగంలో శంఖుచక్రంనామాలు ఉండేవి. ఈ గుర్తులతోనే ఒకప్పుడు సామాన్యభక్తులు, గ్రామీణప్రాంత ప్రజలు తిరుమల బస్సు అంటూ రక్కున గుర్తుకొచ్చేలా ఉండేది. ఈ గుర్తులను ఆర్టీసి అధికారులు రానురాను చెరిపివేసేలా పనితీరు మారింది. ఇప్పుడు ఆపదమొక్కులవాడు...అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వీరిలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తుల్లో ఊరిపేర్లున్న బోర్డులు చదవలేనివారు ఉంటారు. అలాంటి వాళ్ళు సులభంగా తెలుసుకునేలా గతంలో ఆర్టీసి అధికారులు తిరుమల-తిరుపతి మధ్య నడిచే బస్సులకేగాక ఈ డిపోల పరిధిలో బయటిప్రాంతాలు, బయటి రాష్ట్రాలనుంచి తిరుమలకు వచ్చేవాటికి కూడా శంఖుచక్రనామాలు గుర్తు ఉండేవి. ఈ గుర్తులను బట్టి కొండ బస్సు అనేవారు. దీంతో కొండకు నడిచే ఆర్టీసి బస్సులను సులభంగా గుర్తించ వారు. అయితే ఆర్టీసి బస్సుల్లో మార్పులు, ఏడాదికేదాది కొత్త బస్సులు వస్తున్నా ఆచారం మాత్రం పాటించడం లేదు. పూర్తిగా భక్తిభావం మరచిపోయి భక్తులకు తిరుమల బస్సులు తెలిసేలా చూడాల్సిన వాళ్ళు ఏదో మొక్కుబడిగా ఆదాయం వస్తే చాలని బస్సులను నడుపుతున్నారు. తిరుమల-తిరుపతి మధ్య ప్రస్తుతం 450వరకు ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. ఇందులో తిరుమల డిపో,తిరుపతి,అలిపిరి,మంగళం డిపోలు స్థానికంగా ఉన్నా పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి. చిత్తూరు 1,2, డిపోలు, పలమనేరు, కుప్పం, మదనపల్లి 1,2 డిపోలు ,పుంగనూరు, వెంకటగిరి, గూడూరు డిపోల నుంచి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నేరుగా తిరుమలకు రాకపోకలు ఉన్నాయి. ఈ బస్సులను గ్రామీణప్రాంత ప్రజలు గుర్తించేలా శంఖుచక్రనామాలు ఉండాలి. అయితే ఇవన్నీ కనుమరుగయ్యాయి. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులకు అటు భక్తుల్లో ఇటు ఆర్టీసి సిబ్బందిలో భక్తిభావం పెంచేలా శంఖుచక్రనామాలు గుర్తులేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

తిరుపతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న సిఎం

ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

తిరుపతి అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజలకి అవసరమైన అన్నిప్రయోజనాలను కల్పిస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో ఆదివారం 3 డివిజన్‌లోని ఏడు ప్రాంతాల్లో నాలుగున్నార కోట్ల రూపాయాలతో రూపొందించిన సిసి రోడ్లు, సిసి డ్రైన్లను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, తిరుపతి నగరంలో ఎక్కెడెక్కడ సమస్యలు వున్నాయో అని కార్పొరేటర్లు అధికారులతో కలిసి గుర్తించడం జరిగిందని, దశలవారిగా అన్ని సమస్యలని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి నగరాభివృద్ధికి మున్సిపల్, స్మార్ట్ సిటి నిధులతో బాటు టిటిడి నిధులు కూడా వెచ్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో 13 రహదారుల నిర్వహణ టిటిడి నిధులతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ తిరుపతి ప్రజల సమస్యలపై నిరంతరం చర్చిస్తూ అధికారుల కృషితో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆదివారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వారు వివరిస్తూ వైష్ణవి హాస్పిటల్ రోడ్డు వద్ద 17 లక్షలతో సిసి డ్రైన్ల నిర్మాణం, అదే విధంగా 4వ డివిజన్‌లో 1 కోటి 34 లక్షలతో సిసి రోడ్ నిర్మాణం, సిసి డ్రైన్ నిర్మాణం, 49 లక్షలతో శ్రీనివాసపురం వద్ద సిసి రోడ్, సిసి డ్రైన్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, దొడ్డారెడ్డి, ప్రవళికా రెడ్డి, గణేష్, నరసింహాచారి, దూది కుమార్, రుద్రరాజు శ్రీదేవి, డిఈలు మహేష్, సంజయ్ కుమార్, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, మార్కెట్ గురవారెడ్డి, కాంట్రాక్టర్లు జనార్ధన్ రెడ్డి, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

కాణిపాకం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా వారాంతపు రోజుల్లో ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాణిపాకం ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. అలాగే కలియుగ వైకుంఠం తిరుమలలో కూడా భారీ స్థాయిలో రద్దీ కొనసాగుతుండడంతో అక్కడ తీర్థజనం కూడ కాణిపాకం స్వామివారి దర్శనార్థం తరలిరావడంతో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల రద్దీతో కాణిపాకం ఆలయం కిక్కిరిసింది. రద్దీ కారణంగా స్వామి దర్శనంకోసం భక్తులు గంటల తరబడి సర్వదర్శనం కంపార్ట్‌మెంట్‌లో వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం ఆలయ పరిసరాలన్ని పూర్తిగా నిండిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

నేడు సోమలలో జిల్లా స్థాయిరైతు భరోసా పంపిణీ కార్యక్రమం

హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

సదుం, సోమల అక్టోబరు16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమ చేయనుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో ప్రారంభిం చనుండగా, చిత్తూరు జిల్లాలో సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఇందుకు గాను అధికారులు ఆదివారం ఏర్పాట్లు పూర్తి చేశారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో డీఆర్వో రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, డీపీఓ లక్ష్మి, జిల్లా ఉద్యానవన అదికారి మధుసూధన్‌రెడ్డి,డీపీఆర్‌సీ షణ్ముగం, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ మునితుకారాంలు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ రైతు భరోసా పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు పెద్దిరెడ్డి మిదున్‌రెడ్డి, రెడ్డెప్పలు, జిల్లాలోని అందరు ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు.ఈ విడత జిల్లాలో 2,23,092 మంది రైతులకు రూ.44.762 కోట్లు జమచేయనున్నారు.

కన్నుల పండువగా అగస్త్యేశ్వర స్వామి జన్మదిన వేడుకలు

చంద్రగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

పవిత్ర స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ ఆనందవళ్లీ సమేత శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్రను పురస్కరించుకుని జన్మదిన వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగం గా ఆలయ అర్చకులు స్వామి వారికి, అమ్మ వారికి వేకువ జామున పసుపు, చందనం, సుగంధభరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకం జరిపించారు. వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో విశేష అలంకరణ గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించా రు. అనంతరం శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారిని భక్తులు, గ్రామ స్థులు ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి మధ్యాహ్నం అన్నదానం జరిపించారు.

ఇచ్ఛాపురం ట్రిపుల్ ఐటికి జీవిత

రామచంద్రాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి శ్రీకాకుం జిల్లా, ఇచ్ఛాపురంలోని ట్రిపుల్ ఐటికి తిమ్మరాజుపల్లికి చెందిన జీవిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన పాఠశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం ట్రిపుల్ ఐటిలలో స్థానం కల్పిస్తుందన్నారు. ఇచ్ఛాపురం ట్రిపుల్ ఐటిలో సీటు సా ధించిన జీవితకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసి చైర్మన్ ప్రసాద్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రులపై దాడి

పవన్ నాయకత్వ లోపానికి నిదర్శనం

వైకాపా ప్రజాప్రతినిధులు

పుత్తూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :

జనసేన పార్టీ కార్యకర్తలు విశాఖ విమానాశ్రయం ఆవరణలో మంత్రుల వాహనాలపై దాడి చేయడం పవన్‌కల్యాణ్ నాయకత్వ లోపానికి నిదర్శనమని మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ (చిట్టి) తెలిపారు. రాష్ట్రంలోని 175 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టే పరిస్థితి జనసేన పార్టీకి లేనందున, పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 10 లేదా 15 మంది అభ్యర్థులను మాత్రమే నిలబెట్టగలరన్నారు. ఆదివారం పుత్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునిసిపల్, రూరల్ పార్టీకి చెందిన పలువురు వైసిపి నాయకులు మాట్లాడారు. ముందుగా జయప్రకాష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తరాంధ్రలో చేసిన అభివృద్ధికి ప్రజలకు వివరించేందుకు విశాఖ గర్జన కార్యక్రమం నిర్వహించి తిరిగి వెళుతుండగా ఎయిర్‌పోర్ట్ జనసేన పార్టీ నాయకులు దౌర్జన్యానికి దిగారని తెలిపారు. ఒక పక్క రాష్ట్రంలో రైతుల పేరిట అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలో శాంతి,భద్రతలకు భంగం కలిగిస్తుంటే మరో పక్క జనసేన దానికి జత కలుస్తోందని ఆరోపించారు. అసలు చంద్రబాబునాయుడు కాపుల సంక్షేమం కోరుకునే వ్యక్తి కాదన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని, పరిష్కరించే తమ రాష్ట్ర నాయకురాలు, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా జోలికి మరోసారి ఎవరైనా వస్తే రాష్ట్రంలో వైకాపా శ్రేణులంతా రోడ్ల మీదకు వచ్చి ఏమైనా చేస్తామని హెచ్చరించారు. మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి మాట్లాడుతూ గతంలో కాపు నేత ముద్రగడ పద్మనాభాన్ని చంద్రబాబునాయుడు తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెట్టినపుడు పవన్‌కల్యాణ్ ఎక్కడున్నారని అడిగారు. చంద్రబాబునాయుడు దత్తపుత్రుడని పేరొందిన పవన్ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ వి.ఎం.మాహీన్ మాట్లాడుతూ విశాఖ గర్జన విజయవంతమవడాన్ని జీర్ణించుకోలేక జనసేన పార్టీ నాయకులు తమ నాయకురాలు రోజాపై దాడిని తీవ్రంగా ఖండించారు. మహిళలను గౌరవించే పవన్‌కల్యాణ్ మహిళా నాయకురాలు రోజాపై ఎలా దాడి చేయిస్తారని ప్రశ్నించారు. రెండు చోట్ల ఓడిపోయిన పవన్‌కల్యాణ్ సమాజంలో శాంతి,భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. సమావేశంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.శంకర్, పలువురు వైకాపా కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గంగకాలువలో జలకళ

తొట్టంబేడు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలోని తూర్పు మండలాలు ధాన్యా గారాలుగా పేరుగాంచాయి. తూర్పు మండలాలకు సాగునీరు, తాగునీటికి ప్రాముఖ్యమున్న తెలుగుగంగ కాలువ ఉంది. అయితే ఇటీవలే గంగ కాలువ నుంచి నీటిని విడుదలచేశారు. ఇటు చెరువులకు సాగుకు నీరు. తమిళ ప్రజలకు తాగునీరు కోసంతో పాటు ఈఏడాది కొత్తగా బ్రాంచి కాలువలకు కూడా నీటిని విడుదలచేశారు.గత పది రోజుల క్రితం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఓమోస్తరు వర్షం పడింది. అయితే చెరువులకు నీరు చేరలేదు. తెలుగుగంగ కాలువలో ప్రస్తుతం కాలువలో 500క్యూసెక్కుల పైగా నీటిని విడుదల చేయడంతో ప్రస్తుతం చెరువులు నిండుతున్నాయి. దీంతో రబీసీజన్‌కు అన్నదాతలు కొందరు దక్కులుదున్ని సిద్ధమవుతుండగా మరికొందరు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించి వంకాయ, బెండలతో పాటు మరికొందరు టమోటా పంటలు వేసేందుకు చర్యలుతీసుకుంటున్నారు.

దేహదారుఢ్యానికి వ్యాయామం తప్పనిసరి

-ఫిట్‌నెస్ సెంటర్లతో చక్కటి ఆరోగ్యం
-ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఎం.పి.డాక్టర్ గురుమూర్తి



తిరుపతిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ఆరోగ్యానికి ఫిట్‌నెస్ సెంటర్లు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎం.పి. డాక్టర్ గురుమూర్తి అన్నారు. తుమ్మలగుంటలో శ్రీసాయిసుధా నేతృత్వంలో నెలకొల్పిన 'ఫిజియోథెరఫి, ఫిట్‌నెస్ సెంటర్, ఐ క్లినిక్'లను ఆదివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఎం.పి. డాక్టర్ గురుమూర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ తుమ్మలగుంట నలందనగర్‌లో ప్రజల సౌకర్యార్థం ఒకే చోటే ఫిట్‌నెస్ సెంటర్, ఫిజియోథెరఫి, ఐ క్లినిక్ నెలకొల్పి సేవలు అందించడం ప్రసంశనీయం అన్నారు. నేటి ఆధునిక జీవన శైలిలో మనుషులు ఒత్తిడి గురైతున్నారని, ఫిట్‌నెస్ సెంటర్ల ద్వారా మానసిక ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ శ్రీసాయి సుధా ఫిజియోథేరఫి, ఫిట్‌నెస్ సెంటర్, ఐ క్లినిక్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్ళి ఆరోగ్యపరమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్, మాజీ ఎంపిటిసి సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి దారేది?

శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఎంతో మహోన్నత ఆశయంలో పట్టణంలోని ఆర్టీసి బస్టాండు సమీపంలో ఎంతోమంది నిరుపేదలకు వైద్యం అందించే ఏరియా ఆస్పత్రికి దారి గతుకులమయంగా మారిందని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియ బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గల ప్రతి ఒక్క మనిషికి ఏదో ఒక సందర్భంలో వైద్యశాలతో అవసరం ఉంటుందని, కొన్ని సందర్భాల్లో అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్ళాల్సిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఎంతో కీలకమైన ప్రధాన ఆస్పత్రికి వెళ్ళే మార్గాన్ని ముందుచూపుతో విశాలంగా డబుల్‌రోడ్డుగా ఏర్పాటు చేసినప్పటికి ప్రజలు ఒకవైపునే రాకపోకలు సాధిస్తుండం బాధాకరం అన్నారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర కేసులను తీసుకెళ్ళే అంబులెన్స్‌లు కూడా దారి లేక ఇబ్బంది పడ్డ సందర్భాలు కోకొల్లలు అని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహం కూడలి నుంచి చెన్నై మరియు నాయుడుపేట రోడ్డుకు లింకుగా వేసిన మినీ బైపాస్ రోడ్డు వరకు గల రహదారిని యుద్ధ ప్రాతిపదికన బాగుచేసి, రాకపోకలు సాగించేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలుతీసుకుని ఆస్పత్రికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఆస్పత్రికి వెళ్ళే మార్గంలో పారిశుద్యానికి ఇబ్బంది కలిగిస్తున్న చేపలు అమ్మకందారులను కట్టడిచేసి, మాంసాహార వ్యర్థ పదార్థాలను ఆస్పత్రి మార్గంలో లేకుండా చేయడం ద్వారా వైద్యశాలకు వచ్చివెళ్ళే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చర్యలుతీసుకోవాలని పేర్కొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయం పవిత్రత కోసం డ్రెస్ కోడ్ అవసరం

దేవాదాయశాఖ కఠిన నిర్ణయం తీసుకోవాలి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది. పాశ్చాత్య మోజులో మునిగి తేలుతున్న యువతి యువకులు పవిత్రమైన ఆలయాలకు మిడ్డీలు, షార్టులతో హాజరౌతున్నారు. దీని వల్ల ఆలయ పవిత్రకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. గతంలో ఇఓలుగా రామచంద్రారెడ్డి,రామిరెడ్డి, డి.బ్రమరాంబలు పని చేసి నపుడు 'డ్రెస్ కోడ్'లను అమలు చేసారు.పవిత్రమైన ఆలయాలకు సంబంధించి దేవాదాయశాఖ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజు కు కనిసం 20వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. అయితే ఇక్కడి ఆలయంలో 'అభిషేకాలకుమాత్రం పంచె ధరించాలనే నిబంధన ఉంది.కానీ మహిళలకు కూడా చీర తప్పని సరి అని' నిర్ధారించాలి.ఇక రాహుకేతుదోష నివారణ పూజలకు హాజరౌతున్న భక్తులకు ఎలాంటి ఆంక్షల్లేదు. దాంతో కొందరు యువతులు మిడ్డీలు ధరించి స్లీవ్‌లెస్ జాకెట్‌లతో హాజరౌతున్నారు.దాంతో భక్తులు పూజల మీద మనస్సు లగ్నం చేయలేకపోతున్నారు.ఈ సంప్రదాయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిర్ణయాలు ముందే ప్రకటించాలి!

శ్రీకాళహస్తీశ్వరాలయం అమలు చేసే నిర్ణయాలను ముందుగానే అధికారులు ప్రకటించాలి, విధి విధానాలను అమలు చేయాలి.అంతరాలయంలోకి సంప్రదాయ దుస్తులతో మాత్రమే అనుమతించాలనే నిర్ణయం మంచిదే. అయితే తీసుకునే నిర్ణయాలను ముందుగానే ప్రకటించాలి. దానికి సంబంధించి సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేయాలి.ఇక వచ్చే భక్తులకేకాదు. ఆలయ సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను అమలు చేయాలి. ప్రతి సంవత్సరం ఆలయం తరఫున సిబ్బందికి అధికారులకు తెల్లటి యూనిపారంను అందజేస్తున్నారు.కానీ వారుధరించరు. ఆలయానికి వచ్చే భక్తుల్లా వ్యవహరిస్తారు.కాబట్టి మార్పు,సంస్కరణలు సిబ్బంది నుంచే శ్రీకారం చుట్టాలి. ఇక 'సంప్రదాయ దుస్తులకు సంబంధించిన' నిర్ణయం ధర్మకర్తల మండలిలో చర్చించాలి. స్థానిక శాసనసభ్యుని దృష్టికి తెచ్చి సుదీర్ఘంగా చర్చించిన మీదట అమలుచేయాలి. అధికారులు ఈ దిశగా అడుగులేయాలి? కానీ దిశ దెశ నిర్దేశం లేకుండా నిర్ణయాలు తీసుకోవటం వల్ల భక్తుల నుంచి వ్యతిరేకత వస్తుంది. కాబట్టి అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.